క్లుప్తంగా

పరామర్శ



రఘునాథరెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

సుండుపల్లె(రాజంపేట) : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శ్రీకాళహస్తి ఆలయ శానిటరీ ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ కుటుంబాన్ని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పరామర్శించారు. మండలంలోని రెడ్డన్నగారిపల్లెలో రఘునాథరెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రఘునాథరెడ్డి మంచి వ్యక్తిగా పేరొందారన్నారు. రాజంపేట పరిసర ప్రాంతవాసులకు శ్రీకాళహస్తి దర్శన భాగ్యం కల్పించడంలో తన సహకారం అందించేవారని గుర్తు చేసుకున్నారు. అంతకుముందు మేడా మృతుడి కుటుంబసభ్యులను ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సుండుపల్లె వైఎస్సార్‌సీపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

మండెం నారసింహుడికి ప్రత్యేక పూజలు



దర్శనమిస్తున్న మండెం లక్ష్మీనరసింహస్వామి

చిన్నమండెం : జల్లావాండ్లపల్లె సమీపంలో వెలిసిన శ్రీ మండెం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. శ్రావణ మాసం తొలి శనివారం కావడంతో స్వామి వారి మూలవిరాట్‌ను పుష్పాలతో అందంగా అలంకరించారు. అనంతరం పలు పూజాది క్రతువులను స్వామి వారికి నిర్వహించారు. సమీప ప్రాంతాల భక్తులు స్వామి వారిని దర్శించుకోగా వారికి తీర్థప్రసాదాలను అందజేశారు.

పుల్లంపేట వాసికి డాక్టరేట్



గొల్ల చెంగయ్య

రాజంపేట : ఒంగోలు ట్రిపుల్ ఐటీ (ఆర్‌జీయూకేటీ-ఏపీ)లో ఇంగ్లిష్ అధ్యాపకుడిగా పనిచేస్తున్న పుల్లంపేట మండలం జాగురవారిపల్లెకు చెందిన గొల్ల చెంగయ్యకు కుప్పం ద్రవిడ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. ఏపీ పాలిటెక్నిక్ విద్యార్థులకు రాత పరీక్షలలో ఉన్న సమస్యలు అధిగమించుటకు అవసరమైన బోధన రచన నైపుణ్యాలు అనే అంశంపై ద్రవిడ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉన్న డా.పి.మురళీరెడ్డి పర్యవేక్షణలో పరిశోధనలు చేశారు. ఫలితంగా డాక్టరేట్ పొందగలిగినట్లు చెంగయ్య వెల్లడించారు. తనకు సహకరించిన డైరక్టరు ప్రొఫెసర్ జయరామిరెడ్డి, ఆర్‌కే వ్యాలీ డైరక్టరు ప్రొఫెసర్ సంధ్యారాణి, అధ్యాపక బృందానికి కృతజ్ఞతలను తెలియజేశారు.

గురుకుల పాఠశాలలో తీరిన సమస్యలు



మరుగుదొడ్లను శుభ్రం చేస్తున్న దృశ్యం

సంబేపల్లె : దేవపట్ల గురుకులం పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కారమయ్యాయి. అధికారుల తనిఖీలతోపాటు స్థానిక సర్పంచ్ వేణుగోపాల్‌రెడ్డి గత మూడు రోజులుగా గురుకులాన్ని సందర్శించి, ప్రిన్స్‌పాల్‌తో సమస్యలపై చర్చించి వాటిని పరిష్కరించారు. పేద విద్యార్థులకు జగన్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. మంచినీటికి బోరు ఏర్పాటు చేశారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నారు. నాణ్యతమైన భోజనాన్ని విద్యార్థులకు అందిస్తున్నట్లు ప్రిన్‌పాల్ శ్రీకళాదేవి తెలిపారు.

అన్నదానం

గాలివీడు : మండల కేంద్రంలోని పెద్దూరు బ్రాహ్మణ వీధిలోని ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాతల సహకారంతో సుమారు 300 మంది భక్తులకు అన్నప్రసాదాలను అందజేశారు. శ్రావణమాసం మొదటి శనివారం కావడంతో అంజన్న దర్శనం కోసం భక్తులు బారులు తీరారు.

చిట్వేలిలో శాంతి ర్యాలీ

చిట్వేలి : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా ప్రపంచ మానవత్వ దినోత్సవం సందర్భంగా శనివారం ప్రపంచ శాంతి కోసం ఆ సంస్థ చిట్వేలిశాఖ ఆధ్వర్యంలో శాంతిర్యాలీ నిర్వహించారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ అధికారి పసుపుల రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, మానవత సభ్యులు, విశిష్ట అతిథులు తహశీల్దార్ శిరీషా, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఏబీఎన్ ప్రసాద్‌లు పాల్గొన్న ర్యాలీని ఎంఈఓ కోదండ నాయుడు జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో పాల్గొన్న వారికి కంచెర్ల సుధీర్ రెడ్డి బిస్కెట్లు, శీతలపానీయాలు అందించారు. ర్యాలీలో మానవత సభ్యులు పాల్గొన్నారు.

చరిత్రలో ఎన్నడూ చూడని సంక్షేమం

- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం
- గడప గడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి



పశు వైద్య ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

సంబేపల్లె : చరిత్రలో ఎన్నడూ చూడని సంక్షేమం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో చూస్తున్నామని అన్నమయ్య జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం సంబేపల్లె పంచాయతీలో బొగ్గలవారిపల్లె, అంబేడ్కర్ నగర్, మెయిన్ రోడ్డు, పాండురాజులబండ, రామాలయం వీధి, ఇందిరానగర్ కాలనీ, నామాలగుట్ట, కేతంరెడ్డిగారిపల్లె, మాదంవాడ్లపల్లెలలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి గడపకు ఎమ్మెల్యే వెళ్లి సమస్యలపై ఆరా తీయడంతోపాటు ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగన్ పాలన సాగుతోందన్నారు. ఎన్నికల్లోని మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చి దేశంలోనే ఆదర్శ సీఎంగా జగన్ నిలుస్తారన్నారు. ఎస్సీల పక్షాన జగన్‌మోహన్ రెడ్డి నిలిచారన్నారు. జగనన్న అందిస్తున్న పథకాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారంటూ అక్కచెల్లెమ్మలు శ్రీకాంత్‌రెడ్డి ఎదుట హర్షం వ్యక్తం చేశారు. మహిళలకు ప్రతి అంశంలోనూ పెద్దపీట వేస్తున్నారన్నారు. యాభై శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం సీఎం జగనన్నకే సాధ్యమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగశ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కవిత, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చిదంబరంరెడ్డి, న్యాయవాది ప్రభాకర్‌రెడ్డి, నాయకులు వి.వి ప్రతాప్‌రెడ్డి, అన్నారెడ్డి, సర్పంచ్ రామచంద్ర, ఎంపీటీసీ భద్రయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ వడ్డి వెంకటరమణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రవీంద్రనాయుడు, తహసీల్దార్ మహేశ్వరీభాయ్, ఎంపీడీఓ నరసింహులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పశు వైద్యానికి పెద్దపీట

పాడి పరిశ్రమను వృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను తీసుకుందని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఇందులో భాగంగా రూ.86 లక్షలతో పశువైద్యశాలను నిర్మించామన్నారు. శనివారం శ్రీకాంత్‌రెడ్డి నాయకులతో కలసి పశువైద్యశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పశుసంపద, పాడిపరిశ్రమ, పశువైద్యానికి పెద్దపీట వేస్తున్నాడన్నారు. ప్రతి వెయ్యి మూగజీవాల వైద్యసేవలకు ఒక వెటర్నరీ అసిస్టెంట్‌ను నియమించిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో మూగజీవాలకు కష్టం వస్తే మండలం లేదా నియోజకవర్గ ప్రాంతాలలోని ఆసుపత్రులకు తీసుకెళ్లేవారన్నారు. ఇప్పుడు గ్రామంలోనే వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. పశుపోషకులు ప్రాంతీయ పశువైద్య కార్యాలయాన్ని ఉపయోగించుకోవాలన్నారు. 1962 హెల్ప్ లైన్ ద్వార నియోజకవర్గానికి రెండు వైఎస్ఆర్ మొబైల్ వెటర్నరీ క్లినిక్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు. పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ మాదవరెడ్డి, జిల్లా పశువైద్యాధికారి గుణశేఖర్ పిళ్లై, మండల వ్యవసాయ మండలి చైర్మన్ వాసుదేవరెడ్డి, నాయకులు, సర్పంచ్‌లు ,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ప్రశాంతత, ఏకాగ్రత

రాయచోటి అర్బన్ : క్రీడలలో రాణించిన వారు విద్యతో పాటు అన్నిరంగాల్లోనూ రాణిస్తారని ప్రముఖ చిన్నపిల్లల వైద్యుడు బయారెడ్డి అన్నారు. పట్టణ పరిధిలోని వీఆర్ సీబీఎస్ఈ పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ 88వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన క్రీడాపోటీల విజేతలకు ఆయన బహుమతుల ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ క్రీడలతోనే మానసిక ప్రశాంత, ఏకాగ్రత సాధ్యపడుతున్నారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలోనూ నైపుణ్యం సాధించాలంటూ పిలుపునిచ్చారు. అనంతరం వీఆర్ విద్యాసంస్థల డైరెక్టర్ వెంకట్రామిరెడ్డి, అర్చన విద్యాసంస్థల డైరెక్టర్ మదనమోహన్‌రెడ్డి, తేజ పాఠశాల కరస్పాండెంట్ నాగేశ్వరరావు, ఐకె ఒలంపియాడ్ స్కూల్ కరస్పాండెంట్ ఇషాక్ ఖాన్, సంబేపల్లె హెచ్ఎం నరసింహారెడ్డి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు, మాజీనేతలు సిద్దిగాళ్ల శ్రీనివాసులు, సుంకు రవీంద్ర, సీపీఐ జిల్లానేతలు విశ్వనాథనాయక్, నరసింహులు, సుమిత్రమ్మ, రాయచోటి ఏరియా కార్యదర్శి లోకేష్, ఉపాధ్యక్షుడు వెంకటకుమార్, నేతలు ప్రశాంత్, గిరిబాబు, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రసాద నిలయం ఏర్పాటు అభినందనీయం



ఒంటిమిట్ట : పూజా కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ ఆకేపాటి

ఒంటిమిట్ట : అన్నదానం చేస్తే పుణ్యప్రదానం లభిస్తుందని కడప జిల్లా జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని నడింపల్లి గ్రామ సమీపంలోని కడప-చెన్నై జాతీయ రహదారి పక్కనే నూతనంగా ఏర్పాటు చేసిన రెడ్డి అన్నప్రసాద నిలయాన్ని కడప జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి ప్రారంభించారు. ముందుగా రెడ్డి అన్నప్రసాదం నిలయం స్థాపకులైన శ్రీకోదండ రామస్వామి సేవా సమితీ సభ్యులు జెడ్పీ చైర్మన్‌కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అన్నప్రసాద నిలయంలో పూజా కార్యక్రమం నిర్వహించి, ప్రారంభోత్సవానికి టెంకాయకొట్టారు. అనంతరం జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ఒంటిమిట్ట రామయ్య క్షేత్రానికి వచ్చే భక్తుల ఆకలి తీర్చాలనే సదుద్దేశంతో రెడ్డి అన్నప్రసాదం నిలయాన్ని నిర్మించడం చాలా మంచి కార్యక్రమం అన్నారు. ఇలానే మరికొంతమంది ఉన్నతమైన ఆలోచనలు కల్గిన వారు ముందుకు వచ్చి ఇలాంటి పనులు చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కబడ్డీ జిల్లా చైర్మన్ యోగేశ్వరరెడ్డి, ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ గజ్జల శ్రీనివాసులరెడ్డి, నిత్యానందరెడ్డి, ప్రతాప్ రెడ్డి, నరేంద్రరెడ్డి, టక్కోలు శివారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు నల్గొండు సుబ్బారెడ్డి, సర్పంచు మేరువ శివనారాయణ, పాఠశాల కమిటీ చైర్మన్ అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నప్రసాదాల వితరణ మహాభాగ్యం

నందలూరు(రాజంపేట) : భక్తులకు అన్నప్రసాదాలు వితరణ మహాభాగ్యమని జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి అన్నారు. శ్రావణమాసం తొలి శనివారం సందర్భంగా సౌమ్యనాథాలయాన్ని ఆకేపాటి దర్శించారు. సౌమ్యనాథాలయ మాజీ చైర్మన్ అరిగెల సౌమిత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాదాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అరిగె మణి, ఆవుల మధుయాదవ్, గుండు మల్లికార్జునరెడ్డి, నందలూరు నాయకులు సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈ - పంటను నమోదు చేసుకోవాలి

సిద్దవటం : ప్రతి రైతు తాము సాగు చేసిన పంట వివరాలను తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రంలో మొబైల్, ఆధార్, పట్టాదారు పాస్‌పుస్తకంను తీసుకువెళ్లి పంట వివరాలను నమోదు చేయించుకోవాలని బద్వేల్ ఏడీఏ నాగరాజా తెలిపారు. మండలంలోని వంతాటిపల్లె గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని శనివారం తనిఖీ చేశారు. గ్రామంలోని నారాయణరెడ్డి, బి.నాగమునిరెడ్డిల వరి పంట పొలాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరి పంటలో ఎర్ర తెగులును గుర్తించి రైతులను వెంటనే నత్రజని ఎరువులను ఆపేయాలని, పొటాష్ (ఎంపీఓ) ఎరువులను ఎకరాకు 25 కిలోలు చల్లాలని సూచించారు. రైతులను సమీకృత రైతు సమాచార కేంద్రం 155251కి కాల్ చేయాలని తెలియజేసి వారితో ఒక కాల్ చేయించారు. రైతులు వారి పంట పొలం ఫొటోలను వాట్స్‌ప్‌లో పంపించమన్నారు. వంతాటిపల్లె రైతు భరోసా కేంద్రంలో 5 టన్నుల పొటాష్ ఎరువులు 2 రోజుల్లో అందుబాటులో ఉంటాయని, కావలసిన రైతులు తీసుకెళ్లాలని తెలియజేశారు.

అనుకూల ప్రాంతాల్లోనే ఇంటి స్థలాలు



ఆర్‌ఆర్-5 లేఅవుట్‌లను పరిశీలించి ఏపీఎండీసీ అధికారులతో మాట్లాడుతున్న ప్రభుత్వవిప్ కొరముట్ల

ఓబులవారిపల్లె : మంగంపేట ఆర్‌ఆర్-5లో హరిజనవాడ, అరుంధతివాడ గ్రామాల ప్రజలకు అనుకూలంగా ఉన్న ప్రాంతంలోనే లేఅవుట్‌లను ఏర్పాటు చేయిస్తామని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం ఆర్‌ఆర్-5 నూతన లేఅవుట్‌లను కొరముట్ల శ్రీనివాసులు, వి.సాయికిషోర్ రెడ్డిలు పరిశీలించారు. మంగంపేట ఏపీఎండీసీ అధికారులు మ్యాప్ ద్వారా లేఅవుట్‌లు గురించి ఎమ్మెల్యేకు వివరించారు. అరుంధతివాడ, హరిజనవాడ గ్రామాలకు కేటాయిస్తున్న స్థలాలను వారు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామస్తుల కోర్కె మేరకు జిల్లా కలెక్టర్ సంబంధిత ఉన్నతస్థాయి అధికారులతో మాట్లాడి ఆమోదయోగ్యమైన ప్రదేశంలో ఇంటి స్థలాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మినుగు సుధాకర్, వైస్ సర్పంచ్ కొలూరు మధుసూదన్ రెడ్డి, ఎంపీటీసీ హరిబాబు, సీనియర్ నాయకుడు జి.హరినాథరెడ్డి, ఏపీఎండీసీ అధికారులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

గ్రామీణ రోడ్లకు ప్రాధాన్యం

రైల్వేకోడూరు అర్బన్ : నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రోడ్లకు ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు శనివారం తెలిపారు. మండలంలోని వివి కండ్రిక పంచాయతీ కాపుపల్లె నుంచి వినాయక కాలనీ వరకు రూ.1.70 కోట్లతో సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి సీసీరోడ్లు కల్పించి మట్టిరోడ్లు లేకుండా చేస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, సీహెచ్ రమేష్, సర్పంచ్ శ్రీరాం వినోద్, సుబ్బారెడ్డి, ప్రతాప్ రెడ్డి, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు చేయూత



దరఖాస్తు ఎంపిక ప్రక్రియలో పాల్గొన్న వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి

రైల్వేకోడూరు : విభిన్న ప్రతిభావంతులు నిరుత్సాహపడకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేయూతనిస్తుందని వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న విభిన్న ప్రతిభావంతులకు అలింకో సంస్థ ఆధ్వర్యంలో మూడు చక్రాల స్కూటర్, వినికిడి యంత్రాలు, ట్రైసైకిళ్లు, వీల్‌చైర్లు, రోలేటర్స్, సీ.పీ.చైర్స్ తదితర పరికరాలను పంపిణీ చేయడానికి అర్హుల ఎంపిక ప్రక్రియ ఏర్పాటు చేసినట్టు దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ క్రిష్ణకిషోర్ తెలియజేశారు. ముఖ్యంగా ఇందులో 611 మంది రిజిస్టర్ చేసుకోగా 391 మంది అర్హులుగా గుర్తించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా వారికి ఫోల్డింగ్ చైర్స్, బ్యాటరీ సైకిల్స్ తదితర పరికరాలు అందించడానికి అర్హులను ఎంపికచేసే కార్యక్రమం ఏర్పాటుచేయడం అభినందనీయం అన్నారు. అనంతరం హాజరైన దివ్యాంగులకు వైస్ ఎంపీపీ అన్నదానం ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ జాషువా, ఏపీటీడీసీ డైరెక్టర్ మందల నాగేంద్ర, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, సర్పంచ్ శివయ్య, సీహెచ్.రమేష్, ఎంపీటీసీ రౌఫ్, రత్తయ్య, రమణారెడ్డి, రాజారెడ్డి, గంగయ్య, వెంకటరమణ, ధన పాల్గొన్నారు.

జీఓ - 117ను రద్దు చేయాలి

రాయచోటి అర్బన్ : విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసేలా ఉన్న జీఓ నం.117ను వెంటనే రద్దు చేయాలని జిల్లా ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ ఆర్.రవి శంకర్, జాయింట్ సెక్రటరీ హరిబాబులు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ శనివారం సాయంత్రం ఫ్యాప్టో నేతలు డీఈఓ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేశారు. వారు మాట్లాడుతూ జిఓనం. 117 అమలుతో పాఠశాలల విలీనం జరిగి 3 కిమీల దూరంలోని ప్రాథమిక పాఠశాలలన్ని మూతపడ్డాయన్నారు. ప్రాథమిక విద్యకు శాపంగా పరిణమిస్తున్న జీఓ నం.117ను వెంటనే రద్దుచేయాలంటూ డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 23న నిర్వహింపతలపెట్టిన సెక్రటేరియేట్ ముట్టడిని విజయవంతం చేయాలంటూ కోరారు. కార్యక్రమంలో ఫ్యాప్టో నేతలు ఆదినారాయణరెడ్డి, శివారెడ్డి, మురళి, రవీంద్రనాథరెడ్డి, రామక్రిష్ణ, అజీజుర్ రహిమాన్, శంకర్‌రెడ్డి, జయన్న తదితరులు పాల్గొన్నారు.

దళితుల సమస్యల పరిష్కారానికి కృషి

రాజంపేట ఆర్డీఓ రామకృష్ణారెడ్డి



ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ, డీఎస్పీలు

రాజంపేట : డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాజంపేట రెవెన్యూ డివిజనల్ అధికారి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం రాజంపేట ఆర్డీఓ చాంబరులో డివిజన్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ సెల్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించినట్టు తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి అటు రెవెన్యూ ఇటు పోలీసుశాఖ పరంగా సమస్యలుంటే వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామన్నారు. డీఎస్పీ చైతన్య మాట్లాడుతూ కమిటీ సమావేశంలో ప్రస్తావించబడిన సమస్యలను పరిశీలించి, న్యాయం చేసే విధంగా చర్యలు చేపడతామన్నారు. సమావేశంలో తహసీల్దారు ముద్దా సుబ్రమణ్యంరెడ్డి, ఈఓపీఆర్డీ ప్రసాద్, ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు పెనుబాల నాగసుబ్బయ్య, తుమ్మల సురేష్, వెలగచెర్ల గంగిరెడ్డి, బత్తల సుబ్రమణ్యం పాల్గొన్నారు.

శాస్త్ర పరిజ్ఞానాన్ని పెంపొందించడమే లక్ష్యం

రామాపురం : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో అటల్ టింకర్ ఫస్ట్ ల్యాబ్ ఏర్పాటు చేసినట్టు ప్రిన్సిపాల్ నందశ్యామల తెలిపారు. శనివారం అటల్ టింకర్ ఫస్ట్ శాస్త్ర సాంకేతికను విద్యార్థులకు అందజేయాలనే సంకల్పంతో ఈ ల్యాబ్‌ను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థుల మనోబుద్ధి వికాసాలతో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు శాస్త్ర పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో ఇది ఎంతగానో దోహదపడుతుందని ఆమె తెలిపారు. ల్యాబ్ ఇన్‌ఛార్జ్ ఓబుల్‌రెడ్డి పర్యవేక్షణలో విద్యార్థులు ఎన్నో ప్రాజెక్టుల రూపకల్పనకు బాగా కృషి చేస్తుండడం ఆదర్శ పాఠశాల విద్యార్థుల అదృష్టమన్నారు. ఈనెల 17,18,19లలో మూడు రోజులపాటు అటల్ టింకర్ టెస్ట్ నిర్వహించి విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలకు అసోసియేట్ ప్రొఫెసర్‌లు డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మినారాయణలు న్యాయ నిర్ణీతలు హాజరై విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను పరిశీలించి, అభినందించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందించారు. కార్యక్రమంలో పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రావణమాస పూజలు



ఆంజనేయస్వామిని దర్శించుకొంటున్న భక్తులు

రాయచోటి టౌన్ : రాయచోటి రూరల్ పరిధిలోని దిగువ అబ్బవరం గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావణ మాస పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం స్వామి వారికి అభిషేకాలు, పూజలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారిని రంగురంగుల పూలతో అందంగా అలంకరించి భక్తులకు దర్శన ఏర్పాటు చేశారు. అనంతరం ఆ గ్రామ సర్పంచ్ పైనేటి ప్రభావతమ్మ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు తిరుపాల్ నాయుడు, మాజీ సర్పంచ్ గురు, శివయ్య, శివప్రసాద్, సుబ్బరామయ్య, జగన్నాథం, ప్రభాకర్ నాయుడు, శివాజీ నాయుడు, చలపతి నాయుడు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన కౌంటింగ్ ప్రక్రియ

లక్కిరెడ్డిపల్లె : లక్కిరెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని రెండో వార్డుకు జరిగిన ఉప ఎన్నికలలో సమీప ప్రత్యర్థి అయిన సయ్యద్ ముక్తార్ అహ్మద్‌పై 49 ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారి చక్రే నాయక్ తెలిపారు. శనివారం స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉప ఎన్నికలలో మొత్తం 310 కాగా, అందులో 134 ఓట్లు మహిళలు, 108 ఓట్లు పురుషులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మధ్యాహ్నం 1 గంటకు పోలింగ్ ముగియగా, 2 గంటల నుంచి ప్రారంభమైన కౌంటింగ్ ప్రక్రియను ప్రారంభించారు. ఇందులో ముబున్నీసా సయ్యద్ ముక్తార్ అహ్మద్‌పై 49 ఓట్ల మెజార్టీతో విజయకేతనం ఎగురవేసింది.

సిద్దవటం : మండలంలోని మాధవరం-1, ఉప్పరపల్లె గ్రామ పంచాయతీలలో శనివారం జరిగిన వార్డు సభ్యుల ఉప ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిశాయి. మాధవరం-1 గ్రామ పంచాయతీలోని 2వ వార్డు ఉప ఎన్నికల్లో మొత్తం 417 ఓట్లకు గాను 309 ఓట్లు పోలయ్యాయి. బొడిచర్ల భాగ్యమ్మకు 166 ఓట్లు రాగా, మామిళ్ల వెంకటలక్షుమ్మకు 140 ఓట్లు వచ్చాయి. దీంతో బొడిచర్ల లక్ష్మీదేవి 26 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అలాగే ఉప్పరపల్లె పంచాయతీలోని 10వ వార్డుకు జరిగిన ఉప ఎన్నికల్లో మొత్తం ఓట్లు 150, పోలైన ఓట్లు 106. పొట్టా లక్ష్మీలీలకు 56 ఓట్లు రాగా అన్నిక నీలిమకు 43 ఓట్లు వచ్చాయి. కడప డీఎస్పీ షరీఫ్, ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజు, ఎస్ఐ లక్ష్మినారాయణ, మధుసూదన్‌లు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఆడుదాం ఆంధ్రాకు దరఖాస్తుల ఆహ్వానం

ఒంటిమిట్ట : ఆడుదాం ఆంధ్రా ద్వార 5 రకాల క్రీడల్లో ఆడేందుకు దరఖాస్తులను స్థానిక సచివాలయాల్లో నమోదు చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి రెడ్డయ్య శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 17 సంవత్సరాలు నిండిన యువకులు, మహిళలు, ప్రభుత్వ ఉద్యోగుల్లో పురుషులు, మహిళలు ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలకు అర్హులన్నారు. పురుషులకు వేరుగా, మహిళలకు వేరుగా క్రీడలను నిర్వహిస్తామన్నారు. వాలీబాల్, కబడ్డీ, కోకో, క్రికెట్, బ్యాడ్మింటన్ ఆటలు ఉంటాయన్నారు. ఆసక్తి గలవారు స్థానిక సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల అనంతరం మండలంలో ఎప్పుడు, ఎక్కడ క్రీడలను నిర్వహిస్తామనేది తెలియజేస్తామని పేర్కొన్నారు.

ప్రమాదబీమా అందజేత

గాలివీడు : ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పచ్చిపాల రేణుకమ్మ కుటుంబ సభ్యులకు రూ. 2లక్షలు అందజేసినట్లు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ రమేష్‌బాబు అన్నారు. మండలంలోని ఎగువగొట్టివీడు గ్రామం గొల్లపల్లి కాలనీకి చెందిన రేణుకమ్మ మార్చి 15న గాలివీడు గేటు వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. పీఎం సురక్ష బీమా యోజన పాలసీ కట్టడంతో శనివారం బాధితురాలి భర్త పచ్చిపాల దొరస్వామి నాయుడకు రూ.2 లక్షలు అందజేశామన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

నందలూరులో ర్యాలీ

నందలూరు(రాజంపేట) : నందలూరు వైద్యాధికారిణి మద్దెల సృజన ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ప్రపంచ దోమల దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ సమాజంలో దోమల వలన కలిగే అనర్థాల గురించి ప్రజలందరూ అవగాహన కల్పించుకోవాలన్నారు. దోమల వల్ల వచ్చే జ్వరాలు తదితర రోగాలను అరికట్టే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. వైద్యుడు చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ దోమల వలన మలేరియా, టైఫాయిడ్ తదితర జ్వరాలు రాకుండా ఉండాలంటే వాటి బారిన పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. నిల్వ నీటిని ఉంచుకోరాదని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు, వైద్యసిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

రామాపురం : మండల కేంద్రంలోని వెంకటేశ్వర హైస్కూల్‌లో ఆదివారం కడపకు చెందిన హోలిస్టిక్ ఆసుపత్రి బృందం ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేయనున్నారు. మండల పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పీఎస్‌టీయూ రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ సయ్యద్ మజహరుల్ హక్ తెలిపారు. ఈ శిబిరంలో గుండె వైద్య నిపుణులు నవీద్ అహమ్మద్ హాజరై బీపీ, షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులనూ అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఆర్‌బీకేల్లో ఎరువులను అందుబాటులో ఉంచాలి

సిద్దవటం : మండలంలోని అన్నీ రైతు భరోసా కేంద్రాల ఇన్‌చార్జిలు ఆర్‌బీకేల్లో ఎల్లవేళల ఎరువులను అందుబాటులో ఉంచాలని బద్వేల్ ఏడీఏ నాగరాజు సూచించారు. మండల కేంద్రంలోని వ్యవసాయాధికారి కార్యాలయంలో శనివారం ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి, ఆర్బీకే సహాయకులకు శిక్షణా, సమీక్షా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచుపల్లె రైతు భరోసా కేంద్రంలో 200 బస్తాలు డీఏపీ అందుబాటులో ఉందన్నారు. కావలసిన రైతులకు అందజేయాలన్నారు. ఈ- పంట నమోదును ఎటువంటి తప్పిదాలు లేకుండా నిర్వహించాలన్నారు. హబ్ వ్యవసాయాధికారి మాధురి మాట్లాడుతూ ఎరువులకు సంబంధించిన ప్రతిది రికార్డులలో ఉండాలన్నారు. ఎరువుల అమ్మకపు డబ్బులను వెంటనే బ్యాంకులో జమ చేయాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సింగరయ్య, జనార్దన్, ఆర్‌బీకేల సహాయకులు మేకల ప్రేమ్‌కుమార్, ప్రేమ్ సందీప్, సందీప్ సింహ, శిరీష, ఝాన్సీ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో అభివృద్ధి పనులు

ఓబులవారిపల్లె : ముక్కవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయివికాస్ రెడ్డి, సర్పంచ్ శ్రీధర్‌లు పాఠశాలలో పిచ్చిమొక్కలు, చెట్లు తొలగించారు. ఈ సందర్భంగా సాయివికాస్ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 15వ తేదీన పాఠశాలలను సందర్శించినప్పుడు పాఠశాలల ఆవరణలో పిచ్చిమొక్కలు, చెట్లు ఏపుగా పెరిగి విషసర్పాలు రావడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతుండటంతో పాఠశాలల ఉపాధ్యాయులు పరిసరాలను పరిశుభ్రం చేయించాలని కోరగా వెంటనే స్పందించి పాఠశాలలో జేసీబీ సాయంతో పిచ్చి మొక్కలను తొలగించామన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెడ్‌మాస్టర్ రాజు, వైఎస్సార్‌సీపీ నాయకుడు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, రమణరాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థులకు గాయాలు

రాజంపేట : కడప - రేణిగుంట జాతీయ రహదారిలోని ఆకేపాడు క్రాస్ సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు పాలిటెక్నిక్ విద్యార్థులు గాయపడ్డారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం రాజంపేట ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. వీరిలో సంతోష్, శ్రావణ్, ఆకాష్‌లు ఉన్నారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో కడప రిమ్స్‌కు తరలించారు. కేసు నమోదు కాలేదని రూరల్ ఎస్ఐ భక్తవత్సలం తెలిపారు.

2024లో పార్టీ విజయానికి పని చేయండి

లక్కిరెడ్డిపల్లె : లక్కిరెడ్డిరెడ్డిపల్లె పంచాయతీ రెండో వార్డు మెంబర్‌కు జరిగిన ఉప ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ మద్దతుదారు షేక్ మాబున్నీషా గెలుపునకు కృషి చేసిన వారికి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అభినందించారు. ప్రచారం ముమ్మరంగా పాల్గొన్న ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, సయ్యద్ అమీర్, ఉపసర్పంచ్ రాజారెడ్డి, షాజహాన్‌లను ఆయన సత్కరించారు. 2024 ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని సూచించారు.

ఆదర్శ పాఠశాలలో నా భూమి - నా దేశం

చిన్నమండెం : మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో శనివారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నా భూమి - నా దేశం కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ రమేష్ తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకలలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటించినట్టు ఎన్ఎస్ఎస్ పీఓ నవీన్‌కుమార్ తెలిపారు. తహసీల్దార్ శ్రీరాములునాయక్ తదితరులున్నారు.